ప్రజాశక్తి
మంగళవారం 22 ఏప్రిల్, 2025
శ్రీకాకుళం

స్పెషల్ పాయింట్ల కోసం వైద్య శిబిరాలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లాలోని ప్రభుత్వ, జిల్లాపరిషత్, మండల పరిషత్, మున్సిపాల్టీలు, మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ యాక్ట్‌ను అనుసరించి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డిఇఒ ఎస్.తిరుమల చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిఫరెన్షియల్ కేటగిరీ, స్పెషల్ పాయింట్స్ పొందాల్సిన ఉపాధ్యాయులు ఈనెల 24 నుంచి 26వ తేదీ వరకు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో నిర్వహించే మెడికల్ క్యాంపునకు హాజరు కావాలని సూచించారు. పాత ఆరోగ్య సర్టిఫికెట్లను చూపించి, సంబంధిత వైద్యులతో పరిశీలన చేయించుకొని కొత్త సర్టిఫికేట్ పొందాలని సూచించారు. నిర్దేశించిన సర్టిఫికేట్ ఆధారంగానే ప్రిఫరెన్షియల్ కేటగిరీ, స్పెషల్ పాయింట్స్ బదిలీల ప్రక్రియలో వర్తిస్తాయని స్పష్టం చేశారు.

వాన్స్ గో బ్యాక్

- స్వేచ్ఛా వాణిజ్యం పేరుతో అసమాన ఒప్పందాలు వద్దు
- ఎఫ్‌టిఎ చర్చల నుంచి వైదొలగాలి
- ఎపి రైతుసంఘం నిరసన

నిరసన తెలుపుతున్న రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి - పలాస

స్వేచ్ఛా వాణిజ్యం పేరుతో అసమాన ఒప్పందాలు వద్దని ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు, జీడి రైతుసంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ అన్నారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల కోసం భారతదేశ పర్యటనకు వచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి వాన్స్ పర్యటనను నిరసిస్తూ ఎపి రైతుసంఘం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కాశీబుగ్గలో గాంధీ విగ్రహం వద్ద ఆ సంఘ నాయకులు సోమవారం నిరసన చేపట్టారు. 'వాన్స్ గో బ్యాక్, భారతదేశం అమ్మకానికి లేదు' అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలకు తలొగ్గి వ్యవసాయ ఉత్పత్తులతో సహా అమెరికా ఉత్పత్తులకు సంబంధించిన సుంకాలు, సుంకాలేతర అడ్డంకులను తగ్గించే ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారని విమర్శించారు. చర్చల్లో ఉన్న ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పాడి రైతులకు మరణ శాసనం కానుందన్నారు. సుంకాలు, మార్కెట్ పరిమితులు తొలగిస్తే భారతదేశానికి అమెరికా పాడి ఉత్పత్తుల దిగుమతులు భారీగా పెరుగుతాయన్నారు. వార్తా నివేదికల ప్రకారం 2030 నాటికి మొత్తం వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు రెట్టింపు చేయాలనే లక్ష్యంతో 'మిషన్ 500' సిద్ధమవుతోందన్నారు. అమెరికా నుంచి చౌకైన పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, ఆపిల్ తదితర వాటిని భారతదేశంలో డంప్ చేయడానికి, మార్కెట్‌ను ముంచెత్తడానికి జరుగుతున్న వాణిజ్య చర్చలు ఒక ఉద్దేశపూర్వకమైన చర్యగా అభివర్ణించారు. భారతీయ రైతులకు ధరల పతనానికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలు, పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోకుండానే అన్ని చర్చలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి ఒప్పందాలు అంతర్జాతీయ కార్మిక ప్రమాణాలను దెబ్బతీస్తాయన్నారు.

చైనా, కెనడా, మెక్సికో వంటి దేశాలు ట్రంప్ సుంకాలను దఢంగా తిప్పికొట్టి తమ ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి ఏకతాటిపైకి వచ్చాయని గుర్తుచేశారు. భారతదేశం లొంగిపోయి తన జాతీయ ప్రయోజనాలను వదులుకోవాలని నిర్ణయించుకోవడం దారుణమన్నారు. వాన్స్ దేశ పర్యటన బహుళజాతి కంపెనీలకు భారీ లాభాలు చేకూర్చేందుకేనని విమర్శించారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు కె.బాలాజీరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, ఎన్.ఢిల్లేశ్వరి, జె.భాగ్యలక్ష్మి, డి.కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

26న సిఎం చంద్రబాబు రాక

- బుడగట్లపాలెంలో మత్స్యకార భరోసా పంపిణీ
- సభా ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్‌పి, ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

ఈనెల 26న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లాలో పర్యటించనున్నారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు చొప్పున మత్స్యకార భరోసా చెల్లిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని మండలంలోని బుడగట్లపాలెం నుంచే సిఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. జిల్లాలో 193 కిలోమీటర్ల పొడవునా వేలాది మంది మత్స్యకారులు లబ్ధిపొందేలా ఈ భరోసాను అందించనున్నారు. మండలంలోని తీరప్రాంతమైన బుడగట్లపాలెంలో సభను ఏర్పాటు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డి, ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు బుడగట్లపాలెంను సందర్శించారు. అక్కడ సభకు అవసరమైన ఏర్పాట్లపై స్థానిక సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. హెలీప్యాడ్, సభాస్థలం, కాన్వాయ్, పార్కింగ్ వంటి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా మత్స్యకార భరోసా కార్యక్రమానికి ఇక్కడి నుంచే సిఎం శ్రీకారం చుట్టనున్నారు. మత్స్యకారులు జీవన ప్రమాణాలను మెరుగుపరిచి వలసల నివారణకు బుడగట్లపాలెంలో హార్బర్‌ను ఏర్పాటు చేసేందుకు చంద్రబాబు గతంలో నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం హార్బర్ పనులు వేగవంతంగా పూర్తిచేసేందుకు చంద్రబాబు పర్యటన దోహదపడుతుందని మత్స్యకారులంతా ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఎస్‌పి సిహెచ్.వివేకానంద, మత్స్యకార ఉపసంచాలకులు సత్యనారాయణ, జిల్లా టిడిపి మాజీ అధ్యక్షులు చౌదరి బాబ్జీ, శ్రీకాకుళం ఆర్‌డిఒ సాయిప్రత్యూష, తహశీల్దార్ బలగ గోపాల్, స్థానిక సర్పంచ్ అల్లుపెల్లి రాంబాబు పాల్గొన్నారు.

జీడి గిట్టుబాటు హామీ ఏమైంది..?

సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు

సమావేశంలో మాట్లాడుతున్న గోవిందరావు

ప్రజాశక్తి - పలాస

ఉద్దానం ప్రాంతంలో విస్తారంగా సాగు చేస్తున్న జీడిపిక్కలకు మద్దతు ధర కల్పిస్తామని, జీడి బోర్డు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ఎందుకు అమలు చేయడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.మోహనరావు ప్రశ్నించారు. కాశీబుగ్గలోని సిపిఎం కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జీడి పంటకు గిట్టుబాటు ధర హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిట్టుబాటు ధర లేకపోవడంతో జీడి రైతులు తీవ్ర దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీడిపప్పు ధర ఆకాశాన్ని తాకుతుంటే, జీడి పిక్కల ధర పాతాళానికి పడిపోతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీడికి గిట్టుబాటు ధర ప్రకటించకుండా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. జీడికి మద్దతు ధర ప్రకటించడం ద్వారా రైతాంగం జీడి పంటలు విస్తారంగా పండించడం ద్వారా జీడి పరిశ్రమలు అభివృద్ధి చెంది వేలాది మంది కార్మికులకు ఉపాధి లభిస్తుందన్నారు. తద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెరిగి మరిన్ని అనుబంధ పరిశ్రమలు వస్తాయని, వలసలు నివారించబడతాయని చెప్పారు. 80 కేజీల జీడిపిక్కల బస్తాకు రూ.16 వేలు చెల్లించి ప్రభుత్వమే రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జీడి రైతులకు రుణాలు మంజూరు చేయాలని కోరారు. స్థానిక జీడి పిక్కల కొనుగోలు పూర్తయ్యే వరకు విదేశీ పిక్కల దిగుమతిని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం నాయకులు ఎన్.గణపతి, ఎపి జీడి రైతుసంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాగుల సేకరణకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లాలో రాగుల సేకరణకు ఏర్పాట్లు చేసినట్లు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే వ్యవసాయ శాఖ ద్వారా ఈ పంటకు సంబంధించిన ఇకెవైసి పూర్తి చేసిన రైతుల నుంచి సేకరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతానికి సంతబొమ్మాళి మండలం రైతు సేవా కేంద్రం వద్ద రాగుల సేకరణ కేంద్రాన్ని ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలిపా రు. రాగులు పండించిన ఇతర మండలాల్లో క్లస్టర్ పద్ధతిలో రైతులకు మరింత చేరువలో రాగుల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ధారించిన మద్దతు ధర క్వింటాలుకు రూ.4,290గా ఉంటుందని తెలిపారు. గోనెసంచులు, కూలీ ఖర్చులను కూడా ప్రభుత్వం భరించనుందని చెప్పారు. ధాన్యం సేకరణ తరహాలోనే, రైతు సేవా కేంద్రాల ద్వారా రాగుల ను సేకరించి, రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేయనున్నట్లు వెల్లడించారు. మరిన్ని వివరాల కోసం రైతులు 7732098637, 6281839352 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చని సూచించారు.

కొత్తవారితోనే 'ఉపాధి' పోస్టుల భర్తీ

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఉపాధి హామీలో గ్రామ పంచాయతీ స్థాయిలో ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్ మేట్ల పోస్టుల భర్తీ ప్రక్రియలో జిల్లా నీటియాజమాన్య సంస్థ (డ్వామా) కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో పనిచేసి తొలగించిన వారిని తిరిగి నియమించబోమని స్పష్టం చేసింది. ఎస్‌ఆర్‌డిఎస్ నిబంధనల ప్రకారం ఒకసారి కాంట్రాక్టు రద్దయితే తిరిగి అర్హత ఉండదని డ్వామా పీడీ బి.సుధాకరరావు తెలిపారు. ఖాళీల భర్తీకి కొత్త అభ్యర్థుల వివరాలను మాత్రమే పంపాలని ఎంపిడిఒలకు ఆదేశాలు జారీ చేశారు. చిన్న చిన్న సమస్యలపైనా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్థాయికి ఫిర్యాదులు వస్తుండడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. మేట్ల మధ్య తగాదాలు, పనివేళల్లో గైర్హాజరు వంటి సమస్యలను ఎంపిడిఒలు పరిష్కరించాలని సూచించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులకు నిబంధనలపై అవగాహన కల్పించి, మండల స్థాయిలో సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. నియామక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

నాటుసారాపై ఉక్కుపాదం

ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ రామచంద్రరావు

హాజరు పట్టీని పరిశీలిస్తున్న రామచంద్రరావు

ప్రజాశక్తి - టెక్కలి రూరల్

జిల్లాలో నాటుసారాపై ఉక్కు పాదం మోపినట్లు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ పి.రామచంద్రరావు అన్నారు. వార్షిక తనిఖీలు భాగంగా టెక్కలి ఎక్సైజ్ సిఐ కార్యాలయాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యపరంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నాటుసారాకుపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని 12 ఎక్సైజ్ స్టేషన్లు ఉన్నాయని, వంద గ్రామాలు ఎంబిసి గ్రేడ్‌లుగా గుర్తించామని తెలిపారు. 190 గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రతి గ్రామానికీ ఒక దత్తత అధికారిగా నియమించామన్నారు. ఇప్పటి వరకు నాటుసారా తయారీ వ్యక్తులను గుర్తించి 1214 మందిపై కేసులు నమోదు చేశామని, 724 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని తెలిపారు. బెల్లం వర్తకులపై 58 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. నాటుసారాపై 76 కేసులు నమోదు చేసి 85 మంది అరెస్టు చేశామన్నారు. 1148 లీటర్ల నాటుసారా, 16,230 లీటర్ల బెల్లం ఊటలు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. సోంపేట పరిధిలో రెండు పీడీ యాక్టు కేసు నమోదు చేశామన్నారు. ఎవరైనా నాటుసారా తయారుదారులు తమకు గాని, తమ సిబ్బందికి గాని కలిస్తే వారి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. జిల్లాలో మద్యం షాపులు జనరల్ కేటగిరిలో 156 కల్లుగీత కార్మికులకు 18 షాపులు కేటాయించామని అన్నారు. ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే దానిపై మాకు సమాచారం అందజేస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. హాజరు పట్టీ, రికార్డులను పరిశీలించారు. ఈయనతోపాటు టెక్కలి ఎక్సైజ్ సిఐ ఎస్.కె.మీర సాహెబ్ ఉన్నారు.

తాబేళ్లను దహనం చేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శంకర్

తాబేళ్ల మృతిపై సమగ్ర దర్యాప్తు

ఎమ్మెల్యే గొండు శంకర్

ప్రజాశక్తి - గార

ప్రసిద్ధ శ్రీకూర్మం క్షేత్రంలో నక్షత్ర తాబేళ్ల మృతి, దహనం చేసిన ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపడతామని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మండలంలోని శ్రీకూర్మం ఆలయ ఇఒ కార్యాలయం వెనుక నక్షత్ర తాబేళ్లను దహనం చేసిన ప్రాంతాన్ని ఎమ్మెల్యే సోమవారం పరిశీలించారు. ఆలయంలో ఎన్ని తాబేళ్లు ఉన్నాయన్న దానిపై ఆరా తీశారు. తాబేళ్ల సంరక్షణ చేపడుతున్న గ్రీన్‌మెర్సీ సంస్థ లెక్కల ప్రకారం 212 తాబేళ్లు ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం ఆలయ ఆవరణలో అన్నే తాబేళ్లు ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. దహనం చేసిన తాబేళ్ల అవశేషాలను సేకరించి పశుసంవర్ధక శాఖ అధికారులు పోస్టుమార్టం నిమిత్తం తరలించారని చెప్పారు. ఉన్న వాటికి ఏమైనా వ్యాధులు ఉన్నాయా అన్న దానిపై అధికారులు పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. తాబేళ్లను ఎవరు దహనం చేశారో తమకు తెలియని ఆలయ అధికారులు, సిబ్బంది చెప్తున్నారని, ఈ ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత పాటించడంతో పాటు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఆయన వెంట ఆలయ అధికారులు, టిడిపి నాయకులు ఉన్నారు.

వైఎస్ విగ్రహ ధ్వంసం

ప్రజాశక్తి - శ్రీకాకుళం రూరల్

ధ్వంసమైన వైఎస్‌ఆర్ విగ్రహం

మండలం లోని బైరిలో మాజీ ముఖ్యమంత్రి కె.శే వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం అర్ధరాత్రి ధ్వంసం చేశారు. సోమవారం తెల్లవారుజామున దీన్ని గుర్తించిన స్థానికులు స్థానిక వైసిపి నాయకులకు సమాచారం అందించారు. ఎంపిపి అంబటి నిర్మల, వైసిపి మండల అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు, మరికొందరు వైసిపి నాయకులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం శ్రీకాకుళం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విగ్రహ ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయాలని ఫిర్యాదు చేశారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

బైరి గ్రామంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ధ్వంసం ఘటనపై విచారణ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను అణచివేయాలని ఎస్‌పి, కలెక్టర్‌ను కోరారు. వైఎస్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీయడమే కాక, సామాజిక శాంతికి భంగం కలిగించడానికి ఉద్దేశపూర్వకంగా చేసిన చర్య అని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలను సహించబోమని, ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

డిఎస్‌సి నోటిఫికేషన్‌లో మైనార్టీలకు అన్యాయం

- బ్యాక్‌లాగ్ పోస్టులకు రిజర్వేషన్ కల్పించాలని వినతి
- 'మీకోసం'కు 154 వినతులు

వినతులను స్వీకరిస్తున్న డిఆర్‌ఒ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డిఎస్‌సిలో ముస్లిం మైనార్టీలకు అన్యాయం జరుగుతోందంటూ వివిధ మండలాల నుంచి పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీ అభ్యర్థులు వినతులను అందజేశారు. ప్రధానంగా ఎస్ఎ లాంగ్వేజ్ ఉర్దూను డిఎస్‌సి జాబితాలో చూపించలేదని, అలాగే బ్యాక్‌లాగ్ పోస్టులను అందులో పొందు పరచకపోవడం వల్ల రిజర్వేషన్‌లో కోటా తగ్గుతోందని ఫరియా అహ్మద్, సుజీత్ మహ్మద్‌లు వివరించారు. నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం సోమవారం నిర్వహించారు. డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వరరావు, ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, జిల్లా పరిషత్ సిఇఒ శ్రీధర్‌రాజా తదితరులు పాల్గొని వినతులను స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా 154 వినతులు వచ్చాయి. గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రభుత్వ భూములను గుర్తించి జిల్లా గెజిట్‌లో ప్రకటించాలని ఆర్‌టిఐ ఉద్యమ నాయకుడు అనపాన షణ్ముఖరావు వినతిపత్రం అందజేశారు. నీటి వనరులు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ భూముల పర్యవేక్షణ బాధ్యతలను గ్రామ పంచాయతీలకు అప్పగించి జిల్లా గెజిట్ విడుదల చేయాలని విన్నవించారు. ఆధార్ కార్డుల్లో అభ్యర్థుల ప్రమేయం లేకుండా మార్పులు, చేర్పులు చేస్తున్నారని, దీనివల్ల ఇబ్బందులు పడుతున్నామని పలువురు వ్యక్తిగత వినతులు అందజేశారు. ఆధార్ కేంద్రాల్లో పేరు, జనన తేదీ, అడ్రస్సు, వయసు తదితర మార్పులకు దరఖాస్తు చేస్తుంటే కార్డుల్లో పేర్లు మార్చేస్తున్నారని, ఒక్కో వ్యక్తి నాలుగైదు సార్లు తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనులు చేపట్టి నెలలు దాటుతున్నా కూలీల ఖాతాలకు కూలి జమ కాలేదనిరణస్థలం, శ్రీకాకుళం మండలాలకు చెందిన కూలీలు వినతులు అందజేశారు. రూ.లక్షల పెట్టుబడి పెట్టి ఫైబరు నెట్ అనుమతులు పొందామని, గడచిన ఆరేళ్ల కాలంలో ఈ వ్యవస్థను నిర్వీర్యం చేయడం వల్ల కనెక్షన్లు తగ్గి ఆర్థికంగా నష్టపోతున్నామని ఎపి ఫైబర్ నెట్ ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. వీటితో పాటు వ్యక్తిగత, సామాజిక అవసరాలను పరిష్కరించాలని కోరుతూ పలువురు వినతులను అందజేశారు. కార్యక్రమంలో పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE 1st ADDL OF THE DISTRICT JUDGE AT SRIKAKULAM.
E.P.76/2023 ARC/FSBEL/494/ FSAPLALONS000005080209

Between:-
M/S, FIVE STAR BUSINESS FINANCE LTD. REPRESENTED BY ITS AUTHORISED SIGNATORY...DECREE HOLDER-CLAIMANT
And:-
MERAKA LAVANYA AND OTHER
.....JUDGEMENT DEBTOR OPPONENT

వేలం ప్రకటన

పై నెంబరు అమలు పిటిషన్లో డిక్రీ హోల్డరుకు రావలసిన పైకము కొరకు జడ్జిమెంట్ డెటార్లు యొక్క ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థి ఈ కోర్టునందు **తే30-04-2025దిన** వేలం జరుగును. కావున కావలసినవారు పై కోర్టువారి యెదుట **తే 30-04-2025దిన పగలు గం॥ 10-30 ని॥**ల లగాయితు జరుగు వేలంలో పాల్గొని పాడుకొనవచ్చును. సదరు వేలంకు సంబంధించిన ఏమైన వివరములు శ్రీకాకుళం జిల్లా కోర్టు సెంట్రల్ నాజర్ గారిని ఆఫీసులోన్నూ, డిక్రీ హోల్డరు తరుపున న్యాయవాది ఆఫీసులోను లభించును.

SCHEDULE

All that piece and parcel of land at Sy No. 62/2 part, Southern side of Peddaveedhi Garden, Yambaram Village, Yambaram Panchayathi, Laxminarsupeta Mandalam, Amadalavalasa Sub Division Srikakulam District
Measuring North South 66 feet or 20.12 mtrs Length, East West 18 feet or 5.48 mtrs Width, To an extent of 132 Sq. yards or 110.51 Sq.mtrs

Bounded by Vacant site :
EAST : Vacant site of Panku Fakeeru
SOUTH : Slabbed House of Meraka Narayana Rao
WEST : Vacant Site of Panku Guruvulu
NORTH: Rastha

N.B: పై షెడ్యూలు ఆస్తి రిజిస్టర్ తనఖా దస్తావేజు నెం. 279/2019, తేది : 19-2-2019కు లోబడి వేలం జరుగును.

GORLE SOWJANYA LAXMI
ADVOCATE,
SRIKAKULAM, Cell:9160764533

IN THE HONOURABLE COURT OF THE PRINRICPAL SENIOR CIVIL JUDGE (SENIOR DIVISION) AT SRIKAKULAM
I.P. 3 /2025

Between:-
Vysyaraju Ramesh .Petitioner
And:-
1) Buddala Chakravarthi and 46 others .Respondents

To,
1) Buddala Chakravarthi, S/O Besingulu, Aged 40 Years, 2-105 / 1 Reddika Street Boddakali Srikakulam District, Cell 9440524281
2) Bonikala Syamasundar, S/O Dalayya, Aged 45 Years 3-42 # A Road Street Dharmapuram Srikakulam, Pin : 532312 Cell No: 7997253432
3) Gorakala Tejeswara Rao, S/O Gopal Bodduluru, Aged Years, Haripuram, Mandasa Mandalam Srikakulam District, Pin : 532243 Cell No : 7780247932
4) Jinaga Papa Rao, S/O Vallabha Rao, Aged 47 Years, 3-41 Devara Veedi Buragam, Kanchili Mandalam Srikakulam District, Pin : 532284 Cell No : 8420887704
5) Thota Kiran Kumar, S/o Krishana Murthy, Aged 46 Years, 8- 2-282 Pedda Street Kotturu, Baruva, Sompeta Mandalam Srikakulam District, Pin : 532263 Cell No : 8978689830
6) Sowrupilli Chiranjeevi, S/O Rama Rao, Aged 43 Years, 8- 2-282 Pedda Street Kotturu, Baruva, Sompeta Mandalam Srikakulam District, Pin : 532263 Cell No : 9908837449
7) Peddinti Lokanadham, S/o Dandasi, Aged 49 Years, 8-2-375 Ramalayam Street Baruva Kotturu, Srikakulam District Pin : 532263 Cell : 9014386513
8) Yendrapu Ganesh, M/O Kasamma Pragada Aged 48 Years, Puttuga Kaviti Mandal, Srikakulam District. Cell86319988154
9) Koyya Rajesh, S/o Vasulu Aged 45 Years, At Pothingi, Post Chowkapeta,Mandasa Police Station, Srikakulam District, Pin : 532264 Cell7823542568
10) Maidya Simhachalam, S/o Ramarao, Aged 39 Years Door No 134, A Bodduluru Village Haripuram Post Mandasa Mandal, Srikakulam District Cell9440565887
11) Esuri Janakirao, S/o Besayya Aged 42 Years, Door No 1-63, R.Karapadu Post Kaviti Mandal, Srikakulam District Cell9984215438
12) Badia Gangarao, S/o Papa Rao Aged 48 Years, Buragam Village And Post Via Sompeta Kanchili Mandalam Srikakulam District 532284 Cell No : 7893053651
13) Merigi Purushottam, S/o Nookayya Aged 49 Years, 8-80 Ambati Street Edupuram, Ichapuram Mandal Srikakulam, 532312 Cell No: 799529673
14) Ambati Jagannadha Reddy, S/O Nachayya Aged 42 Years, 8-100 Edupuram Ichapuram Mandal Srikakulam District, Pin 532312 Cell No 9908171698
15) Asi Tejeswar Rao, S/o Tambu Aged 47 Years, 4-3 Buddepupeta Mandapalli Ichapuram Srikakulam District Pin : 532312, Cell No : 7569700310
16) Petta Kurmaiah Reddy, S/o Thulasayya Aged 48 Years, 2-31 Dharmapuram Ichapuram Mandalam Srikakulam District Pin :532312 Cell7852880816
17) Pandaru Venkata Ramana, S/o Lokanadham Aged Years Residing At 1-95, Bora Veedhi, Tulasigam, Dharmapuram, Itchapuram, Srikakulam District Cell 7284156821
18) Kathila Upendrarao, S/o Surayya, Aged 50 Years, Bhavanipurtam Colokny 1-92 Mandapalli Itchapuram, Srikakulam District Cell 8542555661
19) Dakkata Haribandu, S/o Nimmayya Aged 44 Years, 4-6 Buddepupeta Mandapalli, Ichapuram Srikakulam District Cell9349487439
20) Buddepu Jagadish, S/O Veeraswami Aged 40 Years, 1-95 Jennaghai Jalntrakota Post, Kanchili Post. Kannchili Mandalam Srikakulam District Pin : 532284
21) Reddi Simhachalamnaidu, S/o Ramarao, Aged 44 Years, Jannivalasa Village,VR Palem Post Jami Mandal, Vizianagaram District.
22) Pandranki Satheesh, S/o Narasinhulu Aged 50 Years, 3-225 Thota Veedhi Near Durga Temple Eleswaram Village, Kakinada Pin : 533429 Cell No : 8341832888
23) Aasib Khan, S/O Mustak Khan Aged 47 Years, Village : Kheriradan Post: Kheriradan Sikar District Rajasthan, Pin : 332401 Cell No : 7357315985
24) Dalli Gopal Reddy, S/O Raghubulu Reddy Aged 42 Years, At - Chudialanji Post - Samanti Palli Berhampur Odisha, Pin 761005 Cell No : 9348387438
25) Koyya Khetravasu Reddy, S/o Nokayya Reddy Aged 49 Years, At - Chudialanji Post - Samanti Palli Berhampurodisha, Pin 761005
26) Dali Raghabulu, S/o Chudamani, Aged 50 Years, At - Chudialanji Post - Samanti Palli Berhampur Odisha, Pin 761005Cell No : 6372720697, 8093627118
27) Gali Narasaya, S/o Appana Aged 40 Years, At - Chudialanji Post - Samanti Palli Berhampur Odisha, Pin 761005 Cell No : 7853843543
28) Koppala Santosh Kumar, S/O Krishna Rao At Post Pitatali Ganjam, Odisha, Pin Code : 761010 Cell No : 7852919754
29) Dakata Niranjan Reddy, S/O Dalayya Reddy, Aged 50 Years, At Haladiapadar Post Badapur Jarada Police Station Berhampur, Odisha, 761005
30) Dakkata Anil, S/o Tatayya Haladiapadar ,Aged 49 Years, Badapur Berhampur, Odisha, 761005
31) Kaya Judhistira, S/o Bhaskar Reddy Aged 46 Years,Samantiapalli Post Berhampur, Odisha, 761005
32) Raul Jitendra, S/o Abhimanyu Raul Aged 40 Years, At / Po - B Nuagam Via - Jayantipur Berhampur, Odisha, Pin 761006
33) Janni Srinivasa Rao, S/o Janni Ramamurthy Aged 40 Years, Poleru Village And Post Pin : 532291
34) Barla Alekh, S/O Krishnamurty Aged 45 Years, At Haladiapadar Post Badapur Berhampur, Odisha, Pin : 761005
35) Tadi Krishna, S/O Narayana Aged 47 Years, At Antrasingi Khambarigam Post Berhampur, Odisha, Pin : 761005 Cell : 7852990815
36) Nartu Polaya, S/O Rajaya Aged 48 Years, At Post Samantiapalli Gopinathpur, Berhampur,Odisha, Pin : 761005 Cell No : 72859973873
37) Jutu Chandra Mani, S/O Balaram Aged 44 Years, Mukundapur Post Patrapur Berhampur, Odisha, Pin 761005 Cell No : 8114626207
38) Narthu Narayana Murthy, S/o Abbai Aged 42 Years, House No 12-32 NLB Nagar, Qutubulla Pur, Medchal Pin :500055, Telangana,Cell :9704430919
39) Ddwar Shankar Rao, S/o Channamila Aged 41 Years, At Near Kamla Enginears Works Gurudwara Road, Rourkela Odisha, Pin : 769001 Cell : 9040928836
40) Odini Neelamadhaba Reddy, S/o Anketa Rao At # Po- Patrapur Police Station Jarada Berhampur, Odisha, Pin 761005 Cell : 8142080712
41) Duka Kumarswami, S/O Jaga Rao Aged 40 Years, Residing At Gurusethi Post, Patrapur, Berhampur, Odisha Pin :761005
42) Kalli Kumar Reddy, S/O Dasarathi Aged 20 Years, Sana Chandanbada Village Post Kotturu Berhampur, Odisha Pin : 761009 Cell: 7894147840
43) Prasad Reddy Kali Durga S/o Krishnamurthy Aged Years, Residing At Sinachandanbada, Kotturu Post Golantra Police Station, Berhampur Odisha
44) Gujju Kotireddy, S/o Ramareddy, Aged 47 Years, Haladiapadar, Badapur Post, Jarada Police Station Ganjam Post, Odisha State
45) Budupu Janardhanareddy, S/o Mohanarao Aged 45Years, Gopalapalli Village, Khambarigam Via Patrapur,Jarada Police Station, Jangam District, Odisha
46) Vasala Krishnarao, S/o Jagannaikulu, Aged 48 Year Samatipalli, Berhampur Odisha
47) Kalli Sankar Reddy, S/O Adinarayana Reddy Aged 43 Years, Sinacha-Ndanabada Koturu Golantra, Odisha, Pin: 761009 Cell No: 8093293895

పై పిటిషనర్ పై కోర్టు వారిని తనని దివాలాదారు ప్రకటించమని కోరుచూ పై కోర్టులో పై నెంబరుI.P.3/2025 పిటిషన్ దాఖలు చేసుకుని ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియచేయినది ఏమనగా **తే. 23-04-2025 దిన ఉదయం గం.10-30 ని॥ లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారాగాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల అక్షేపణలు తెలియజేసుకొనగలరు, లేని యెడల సదరు I.P.3/2025 నెంబరు పిటిషన్‌ను మీ పరోక్షమునందు పైకోర్టు వారు తీర్మానించగలరని ఇందుమూలంగా మీకు లియజేయడమైనది.

వాయిదా తేది : 23.04.2025

U. NAGAMANIKUMAR, CELL: 9440372477
SAHINI ADITYA KIRAN, CELL: 8520910888
NARA VENKATESH, CELL: 8074497524
Advocates, Door no 4-6-66,
Near Rammandir, Pedda Ralli Veedhi,
Palakonda Road, Srikakulam.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న అదనపు ఎస్‌పి రమణ

త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ప్రజా ఫిర్యాదులు స్వీకరణ, పరిష్కార కార్యక్రమంలో వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు ఎస్‌పి (అడ్మిన్) కె.వి రమణ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు అదనపు ఎస్‌పి (అడ్మిన్) కె.వి రమణ ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, నమోదు, పరిష్కార కార్యక్రమంలో ప్రజల నుంచి 79 ఫిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకొని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదుదారుల అర్జీలు, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా తక్షణమే తెలియజేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులపై అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలన్నారు.

పిచ్చిమొక్కలను తొలగిస్తున్న కార్మికులు

కిష్టప్పపేటలో పారిశుద్ధ్య పనులు

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి - శ్రీకాకుళం రూరల్

మండలంలోని కిష్టప్పపేటలో సోమవారం పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య పనులను చేపట్టారు. కంపు కొడుతున్న కిష్టప్పపేట అనే శీర్షికతో ప్రజాశక్తిలో కథనం ప్రచురితం కావడంతో ఈవోపిఆర్‌డి, ఎమ్మెల్యే గొండు శంకర్ స్పందించి గ్రామం మొత్తం పంచాయతీ సిబ్బంది, కార్మికులతో చెత్తాచెదారాలను తొలగించారు. తాగునీటి బోర్లు చుట్టూ మురుగునీరు తొలగించారు. అనంతరం రోడ్లకు ఇరువైపుల ఉన్న పిచ్చిమొక్కలను తొలగించారు. కార్యక్రమంలో కార్యదర్శులు రమేష్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ డిఎస్‌సి కోరడం అన్యాయమా?

కొత్తూరు : ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి కోరడం అన్యాయమా అని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ మేరకు స్థానిక విలేకరులతో సోమవారం మాట్లాడారు. అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఏ పరిధిలో స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ వేసి ఆదివాసీ పోస్టులు గిరిజనులతోనే భర్తీ చేయాలని నిరసన చేపట్టారని అన్నారు. ఈ నిరసన ప్రదర్శనలో పోలీసులు కర్కశంగా వ్యవహరిస్తూ నిరుద్యోగ యువతను ఈడ్చివేయడం దుర్మార్గమని అన్నారు. తక్షణమే స్పెషల్ డిఎస్‌సి అమలు చేయాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న సూర్యచంద్రరావు

నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

విద్యార్థుల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా వారి ఆలోచనలకు తగ్గట్టుగా అధ్యాపకులు నైపుణ్యాన్ని మెరుగు పరచుకోవాలని ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు సూచించారు. అలా మెరుగు పర్చుకునేందుకు స్టూడెంట్ ఔట్‌రీచ్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కళాశాలలో ఈనెల 14 నుంచి నిర్వహించిన ఔట్ రీచ్ కార్యక్రమంలో భాగంగా కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్స్‌పై అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం జరిగిన ముగింపు వేడుకల్లో ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వ మహిళా కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం విద్యార్థినులు రూపొందించిన పేరంటల్ కంట్రోల్ యాప్‌పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో ఇంటర్మీడియట్ విద్యార్థినుల తల్లిదండ్రులకు డిజిటల్ భద్రత, పిల్లల ఆన్‌లైన్ హంగామా నియంత్రణ, పురోగమిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పిల్లల డేటా రక్షణ, మొదలైన అంశాలపై విలువైన సమాచారాన్ని వివరించారు. విద్యార్థులకు కంప్యూటర్ బేసిక్స్, ఎమ్మెస్ ఆఫీస్ వాడకం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. కృష్ణవేణి, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం అధ్యాపకులు ఐ.శ్రీలక్ష్మి, డాక్టర్ ఎస్.వాణికుమారి, ఎస్. మాధవిలత, వి.శైలజ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.శంకరనారాయణ, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ ఎస్. పద్మావతి, అకడమిక్ కో-ఆర్డినేటర్ సిహెచ్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు స్నేహజ్యోతి

ఉచిత దంత వైద్యశిబిరం

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని తోటాడలో లైఫ్ ఫ్యూయల్ సర్వీస్ ఆర్గనైజేషన్ (నెహ్రూ యువ కేంద్ర అనుబంధ సంస్థ) ఆధ్వర్యంలో ఉషా డెంటల్ కేర్ సౌజన్యంతో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఉషా డెంటల్ కేర్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు స్నేహజ్యోతి మాట్లాడుతూ టూత్ బ్రష్‌ని ప్రతి మూడు నెలలకు ఒకసారి మార్చుకోవాలన్నారు. దంతాల ఆరోగ్యం కోసం పాలు, అన్నం, మాంసం, పండ్లు, చేపలు వంటి పోషకమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం.కృష్ణారావు, సర్పంచ్ ప్రతినిధి బెండి జయరాం, బిసి సంక్షేమ సంఘం ప్రతినిధి ఎస్.సత్యనారాయణ, గ్రామపెద్దలు హనుమంతు బాలకృష్ణ, సీతారాం, గ్రామప్రజలు, విద్యార్థులు, లైఫ్ ఫ్యూయల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీధర్, రెడ్డి ఆనంద్, అచ్చుతరావు, తేజేశ్వరరావు, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యుల సూచనల మేరకు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

పిల్లలు వద్దంటే 'ఊయల'లో వేయండి

ఎమ్మెల్యే కూన రవికుమార్

ప్రజాశక్తి- ఆమదాలవలస

పసి పిల్లలు వద్దనుకుంటే ఊయలలో వేయాలని పియుసి చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సోమవారం మండలంలోని జొన్నవలస సిహెచ్‌సిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఊయల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడపిల్లలు అనారోగ్యవంతులని, అంగవైకల్యం కలవారని, అవాంఛిత గర్భం వలన పుట్టిన పసి పిల్లలను వద్దనుకునే వారు చెత్త కుండీలు, ముళ్ల పొదలు, ఆరు బయట పారవేయకుండా ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన ఊయలలో వేయాలన్నారు. ముందు ఇటువంటి డెలివరీలు జరగకుండా స్త్రీలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారులకు సూచించారు. ఊయలలో వేసిన పసి పిల్లలను స్త్రీ శిశుసంక్షేమశాఖ శిశు గృహాల్లో సంరక్షించి పిల్లల దత్తత కోసం ధరఖాస్తు చేసుకున్న తల్లిదండ్రులకు చట్టబద్ధంగా దత్తత ఇస్తామన్నారు.

చైల్డ్ కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

అనంతరం గర్భిణీలు, బాలింతలకు న్యూట్రిషన్ కిట్స్, గర్ల్ చిల్డ్రన్‌కు బేబి కిట్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్, సిడిపిఒ అనురాధ, టిడిపి నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, సనపల ఢిల్లేశ్వరరావు, నూక రాజు, నేతింటి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఒ ప్లాంట్ ప్రారంభం

పురపాలక సంఘం 9వ వార్డులోని మున్సిపల్ హైస్కూల్‌లో రూ.లక్షా 50 వేలుతో ఏర్పాటు చేసిన ఆర్‌ఒ యువి ప్లాంట్‌ను ఎమ్మెల్యే రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ యాక్టివిటీ రెస్పాన్సిబిలిటీ స్కీం కింద కెనరా బ్యాంకు విద్యార్థుల కోసం ఆర్‌ఒ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇదే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి కెనరా బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వై. శ్రీనివాసరావు విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆర్‌ఒ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. పురపాలక సంఘంలోని గేటు పాఠశాలలో ఇటువంటి ఆర్‌ఒ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కెనరా బ్యాంక్ అధికారులను రవికుమార్ కోరారు. ఆమదాలవలస, పొందూరులో 20 ఎకరాల విస్తీర్ణంలో ఎంఎస్‌ఎంఇ పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్ ఆకాంక్ష వర్మ, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ తమ్మినేని గీత, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి మొదలవలస రమేష్, టిడిపి నాయకులు సంపదరావు మురళీ, బోర గోవిందరావు, ఇంజరాపు విశ్వనాథం, నాగళ్ల మురళీధర్ యాదవ్, రాడ విజయ్ కుమార్, గురయ్య పాల్గొన్నారు.

త్వరితగతిన ధ్రువపత్రాల మంజూరు

ప్రజాశక్తి- లావేరు

మాట్లాడుతున్న తహశీల్దార్ రాజశేఖర్

మండలం లోని విద్యార్థులకు కుల, నివాస, ఆదాయ ధ్రువపత్రాలతో పాటు రైతుల సమస్యలు, మ్యుటేషన్లు తదితర పనులు త్వరితగతిన పెండింగ్ లేకుండా చేయాలని తహశీల్దార్ మంగం రాజశేఖర్ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కార్యాలయం చుట్టు పనులపై విద్యార్థులు, రైతులు తిరగకుండా వారికి ఇబ్బంది కలుగకుండా పనులు వెంటనే చేయాలన్నారు. మండలంలోని బెజ్జిపురం, బుడుమూరు, మురపాక గ్రామాల్లో నీటితీరువా పన్నులు వసూళ్ల వేగవంతం చేయాలన్నారు. రేషన్‌కార్డుల్లోని యూనిట్‌దారులు ఇకెవైసి ఈనెలాఖరులోగా నమోదు చేసుకునేలా విఆర్‌ఒలు గ్రామాల్లో కార్డుదారులకు చైతన్యం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డిటి శ్రీనువాసరావు, ఆర్‌ఐ రాపర్తి అప్పలరాజు, రత్నాకర్, విఆర్‌ఒలు, సిబ్బంది ఉన్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేస్తున్న దళిత నాయకులు

గ్రామ బహిష్కరణ సిగ్గుచేటు

ప్రజాశక్తి- రణస్థలం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పిఠాపురం మల్లాం గ్రామంలో అగ్రకులాలు ఎస్‌సి మాలలను గ్రామ బహిష్కరణ చేయటం అమానవీయమని, సిగ్గుచేటని ఎపి దళిత మహాసభ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఎపి దళిత మహాసభ రణస్థలం మండలశాఖ అధ్యక్షులు టొంపల సూరప్పడు అధ్యక్షతన మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఈ దుశ్చర్యపై డిప్యూటీ సిఎం బాధ్యత వహించి, ఆ గ్రామ అగ్రకుల బాధ్యులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ యాక్ట్‌ను ప్రయోగించి కఠినంగా శిక్షించాలని, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత మహాసభ సీనియర్ నాయకులు దుక్క ఆదినారాయణ, పల్ల నీలయ్య, కుప్పిలి పైడిరాజు, జిల్లా ఉపాధ్యక్షులు దత్తి గోవింద, మండల నాయకులు నేతల పెంటయ్య, పరశురామ్, లింగాల రమణ పాల్గొన్నారు.

అరసవల్లి పోస్టాఫీసులో ఆధార్ సేవలు

ప్రజాశక్తి - అరసవల్లి

ఆధార్‌లో చేర్పులు, మార్పులతో పాటు పిల్లలకు కొత్తగా ఆధార్‌కార్డు జారీకోసం అరసవల్లి పోస్టాఫీస్‌లో కేంద్రాన్ని ప్రారంభించినట్టు సబ్ పోస్ట్‌మాస్టర్ కె.హరి ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోనే కాకుండా ఇతర గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వారికి ఈ కేంద్రం ద్వారా సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు.

ఎస్‌జిటిలకు మాన్యువల్ కౌన్సెలింగ్

శ్రీకాకుళం : రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులకు జరుగనున్న బదిలీల్లో ఎస్‌జిటిలకు మాన్యువల్ కౌన్సిలింగ్ అవకాశం కల్పించాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సప్పటి మల్లేసు, పంచాది గోవిందరాజులు, సహాధ్యక్షులు నెమలిపురి విష్ణు మూర్తి ఒక ప్రకటనలో కోరారు. ఎస్‌జిటిలకు బదిలీల కోసం దరఖాస్తు చేయాల్సి వస్తే సుమారు 2 వేల నుంచి 2,500 ఆప్షన్స్ ఇవ్వాల్సి వస్తుందని, ఏ ప్రాంతానికి వెళ్తారో తెలియని పరిస్థితి ఉంటుందని వారు వివరించారు. రోజుకి 500 మంది చొప్పున మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ చేపట్టాలన్నారు. అలాగే యుపి స్కూళ్లకు స్కూల్ అసిస్టెంట్ పోస్టు మంజూరు చేయాలని, క్లస్టర్ హెచ్‌ఎంల పోస్టులకు ఉద్యోగోన్నతులు కల్పించాలన్నారు.

ర్యాపిడ్ సర్వేను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - పాతపట్నం

పశుసంవర్ధకశాఖ ద్వారా ఈనెల 21 నుంచి 25 వరకు నిర్వహిస్తున్న ర్యాపిడ్ సర్వే వల్ల పాడి రైతుకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పాతపట్నం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకరరావు సోమవారం తెలిపారు. ఈ ఐదు రోజుల్లో పాతపట్నం మండలంలో ఏడుగురు ఎన్యూమరేటర్లు 114 మంది రైతులతో, మెళియాపుట్టి మండలంలో ఆరుగురు ఎన్యూమరేటర్లు 136 మంది రైతులతో సర్వే నిర్వహించనున్నారు. ఈ సర్వేలో ప్రధానంగా ఆవుల పెంపకం, గొర్రెల పెంపకం, మేకల పెంపకం, కోళ్ల పెంపకం చేపడుతున్న రైతులను సర్వే చేశామన్నారు. ఈ సర్వేలో రైతు అనుసరిస్తున్న విధానాలు, ప్రభుత్వం నుంచి కావాల్సిన సదుపాయాలు మొదలు విషయాల గురించి సర్వే చేశామని చెప్పారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది గుణాలమ్మ, కుమారి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉచిత విద్యా విధానం అమలు చేయాలి

ఇచ్ఛాపురం : ప్రయివేటు పాఠశాలల్లో ఉచిత విద్యా విధానాన్ని అమలు చేయాలని ఎంఇఒ కురమాన అప్పారావు అన్నారు. ఎంఆర్‌సిలో ప్రయివేటు విద్యా సంస్థల యజమానులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఒకటో తరగతికి అర్హత గల పేద విద్యార్థుల పేర్లను నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ 2 ఎస్.విశ్వనాథం పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులు బలోపేతం

ప్రభుత్వ విప్ అశోక్

పాఠ్య పుస్తకాలు అందిస్తున్న విప్ అశోక్

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. స్థానిక ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలలో సోమవారం ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని కృషి చేయాలన్నారు. కళాశాలలో ద్వితీయ ఇంటర్‌లో 979 మార్కులు సాధించిన బిందు రెడ్డి, ప్రథమ సంవత్సరంలో 454 మార్కులు సాధించిన వర్షితలకు ఎమ్మెల్యే జ్ఞాపికలు అందజేశారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం భోజనాలు స్వయంగా వడ్డించారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి దాసరి రాజు, ప్రిన్సిపాల్ వి.శంకరరావు, సుధాకర్, టిడిపి నేతలు నందిక జాని, పత్రీ తవిటయ్య, నాగరాజు పాత్రో, కృష్ణయ్య, నందిగాం కోటేశ్వరరావు, లీలారాణి పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందనలు

68వ జాతీయస్థాయి స్కూల్ గేమ్స్‌లో టైక్వాండో అండర్-17, ఏజ్ గ్రూప్ 55 కేజీల విభాగంలో బ్రాంచ్ మెడల్ సాధించిన నీలాపు భగవాన్‌కి విప్ అశోక్ అభినందనలు తెలిపారు. ఎపి జట్టులో 40 మంది పాల్గొనగా, భగవాన్ రెండు మెడల్స్ సాధించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నీలారాణి, జన్నెల సంతోష్, దక్కత విశ్వనాథ్‌రెడ్డి, కోచ్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఒడియా పుస్తకాలు వచ్చేశాయి

ప్రజాశక్తి- కవిటి

ఆంధ్రప్రదేశ్‌లో ఒడియా మాధ్యమం చదువుతున్న 9,10 తరగతుల విద్యార్థులకు రూ.2 లక్షల విలువ చేసే ఒడియా సాహిత్య పుస్తకాలు ఒడిశా ప్రాంతీయ మాధ్యమిక బోర్డు సోమవారం అపోటా సభ్యులకు అందజేసింది. ఈ సందర్భంగా ఒడియా లింగ్విస్టిక్ మైనార్టీ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ పాఢీ మాట్లాడుతూ ఒడియా భాష పుస్తకాలు అందేలా కృషి చేసిన జాయింట్ సెక్రటరీ సుభాష్ చంద్ర బెహరా, ఉత్కళ సమ్మిళని రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లడా అద్వైత కుమార్ పాత్రో, రవీంద్ర కుమార్ మిశ్రో, ఉత్కళ సమ్మిలిని, గంజాం శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుబ్రత కుమార్‌సాహు, దీనబంధు శ్రీపల్లవకు కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ (అపోటా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దలాయి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో చదువుతున్న ఒడియా విద్యార్థులకు సకాలంలో ఒడియా భాష పుస్తకాలు అందేలా సహకరిస్తున్న ఒడిశా రాష్ట్ర ప్రభుత్వానికి విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రథమ భాష పాఠ్య పుస్తకాలు ఇచ్ఛాపురం, కవిటి, సోంపేట, మందస, పాతపట్నం మండల కేంద్రాల్లో మంగళవారం నుంచి పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ సుభాష్ చంద్ర బెహరా, ఒడియా డిఐ దుర్గా ప్రసాద్ చౌధురీ, ఇచ్ఛాపురం బాపుజీ పాఠాగార్ అధ్యక్షుడు రఘునాథ గౌడ, సంయుక్త కార్యదర్శి త్రిలోచన పొల్లాయి తదితరులు పాల్గొన్నారు.

ఒడియా పుస్తకాలతో అపోటా సభ్యులు

పంచాయతీరాజ్ నిధులు పక్కదారి

మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

రెడ్డి శాంతి, మాజీ ఎమ్మెల్యే

పాతపట్నం: కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ నిధులు పక్కాదారి మళ్లించడంతో పల్లెలు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని వైసిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఈ మేరకు సోమవారం విలేకరులతో మాట్లాడారు. దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలేనని అన్నారు. అలాంటి గ్రామాల్లో అభివృద్ధి, పారిశుధ్య పనులు చేపట్టేందుకు విడుదలవుతున్న నిధులు గ్రామ పంచాయతీలకు చేరకుండా పక్కదారి పడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోగా, కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదలయ్యే నిధులూ పక్కదారి పట్టించారని పలువురు సర్పంచ్‌లు వాపోతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఇప్పటికే పలు సభల్లో సర్పంచ్‌లకు తగిన గౌరవం ఇచ్చేస్తున్నామని పదేపదే చెప్తూ స్టేజీల వరకే పరిమితం చేశారని వ్యాఖ్యానించారు. కనీసం తాగునీటి సమస్యలనూ తీర్చలేని దీనస్థితిలో కూటమి ప్రభుత్వ పాలన ఉందని విమర్శించారు.

ఎమ్మెల్యే రవికుమార్‌ను ప్రశ్నిస్తున్న గ్రామస్తుడు

మా సమస్యల సంగతేంటి..?

ఎమ్మెల్యేను ప్రశ్నించిన గ్రామస్తులు

ప్రజాశక్తి- బూర్జ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా ఆమదాలవలస నియోజకవర్గంలోని బూర్జ మండల కేంద్రంలో ఎమ్మెల్యే కూన రవికుమార్ సోమవారం సాయంత్రం 6 గంటలకు బూర్జ మండల మండల కేంద్రానికి వెళ్లారు. తహశీల్దార్, ఎంపిడిఒ, సచివాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. ముందుగా ప్రధాన వీధిలో గ్రామానికి చెందిన మహిళలు, యువత, రైతులు ఆయనకు సమస్యలను వివరించారు. మండల కేంద్రం పేరుకే గాని అభివృద్ధికి దూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వాలు, నాయకులు మారుతున్నప్పటికీ మౌలిక వసతులు కానరావడం లేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పల్లెనిద్ర సమావేశం వద్ద అధికారులతో సమీక్ష చేస్తున్న రవికుమార్‌ను ప్రజలు సమస్యలతో ఆయనను ఉక్కిరి బిక్కిరి చేశారు. దీంతో అక్కడవారిని పోలీసులు, కార్యకర్తలు సద్దుమణిగేలా చేసినప్పటికీ కొంత ఉద్రిక్త నెలకొంది. దీంతో ఎమ్మెల్యే స్థానిక అధికారులతో పాటు మండల స్థాయి అధికారులను ప్రశ్నించారు. మండలంలోని వివిధ పంచాయతీల్లో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తుంటే మండల కేంద్రంలో అభివృద్ధి పనులు జరగకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కాన్ఫరెన్స్‌ల ద్వారా సమస్యలు గుర్తించి మూడు, నాలుగు నెలలకు ఒకసారి అభివృద్ధి పనులు పూర్తి చేసుకొని బిల్లులు కూడా చెల్లించాలని అధికారులను అప్రమత్తం చేస్తున్నప్పటికీ అభివృద్ధి జరగలేదని ప్రజలు నిలదీయడం తప్పు కాదన్నారు. ప్రతి అధికారి తమతమ పనులను నిర్దేశిత కాలంలో పూర్తి చేయనప్పుడు ఇటువంటి పరిస్థితులు ఎదురవుతాయన్నారు. ఇకముందు ఎప్పుడూ ఇటువంటి పరిస్థితులు తన దృష్టికి రాకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. దీనిలో భాగంగా ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు వ్యవసాయంతో పాటు పాడి సంపదను కోళ్లు, గొర్రెలు పెంపకం వైపు దృష్టి సారిస్తే అదనపు ఆదాయం ఉంటుందని, వీటి కోసం ప్రభుత్వం రాయితీ కూడా అందిస్తుందన్నారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాదరావు, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, ఎంపిటిసి చుక్కల పోలినాయుడు, బిసిసెల్ అధ్యక్షులు వేపారి వెంకటేష్, నీటి సంఘ అధ్యక్షులు తవిటమ్మ, వైస్ ఎంపిపి బుడుమూరు సూర్యారావు, సూరి గిరి, ఎంపిడిఒ ఎస్.తిరుపతిరావు, తహశీల్దార్ వైవి పద్మావతి, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

శభాష్.. మాస్టారు

- సాగులో కొత్తదనం
- దిగుబడిలో రాజసం
- వ్యవసాయంలో రాణిస్తున్న ఉపాధ్యాయుడు

ప్రజాశక్తి- కవిటి

వృత్తిరీత్యా అతనో ఉపాధ్యాయుడు. కానీ, ప్రవృత్తిరీత్యా ఆయనో నిరంతర శ్రామికుడు. వారసత్వంగా వస్తున్న వ్యవసాయానికి ఆధునికత జోడిస్తూ... నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్న రైతన్న అతను. ముఖ్యంగా పిల్లలకు ఎంత శ్రద్ధగా పాఠాలు బోధిస్తారో... అంతే శ్రద్ధగా వ్యవసాయం చేస్తూ పదుగురితో శభాష్ అనిపించు కుంటున్నారు బొరివంకకు చెందిన బల్లెడ శాంతమూర్తి మాస్టారు. రబీలో ఆయన సాగుచేసిన ఎన్‌ఎల్‌ఆర్ 3648, కెఎన్‌ఎం 01638, ఆర్‌ఎన్‌ఆర్ 15048 రకాలకు చెందిన పైరు సిరులు కురిపించేలా కనువిందు చేస్తోంది. ఇందులో మరో విశేషం ఎన్‌ఎల్‌ఆర్ 3648, కెఎన్‌ఎం 1638 రకాలకు ఎటువంటి పురుగు మందులు వాడకుండానే సాగుచేశారు. పురుగు తీవ్రత ఎక్కువగా ఉండే ఆర్‌ఎన్‌ఆర్‌కు మాత్రం కొద్దిపాటి మందులు పిచికారీ చేశారు. మరీ ముఖ్యంగా ఆర్‌ఎన్‌ఆర్ సుగర్ ఉన్న రోగులు తిన్నా ఎటువంటి సమస్యలు ఉండవు. ఇవి సుగర్ లెస్ రకానికి చెందినవి. వ్యవసాయమే కష్టమైన ప్రస్తుత రోజుల్లో నిరంతర శ్రామి కుడిలా శాంత మూర్తి మాస్టారు చేస్తున్న ప్రయత్నంపై రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కోత దశకు చేరుకున్న ఈ పంట చూపరులను ఆకట్టుకుంటోంది.

ఎన్‌ఎల్‌ఆర్ 3648 రకం

వ్యవసాయంపై మక్కువ

వ్యవసాయంపై ఉన్న మక్కువే నన్ను ఈ రంగంలో కూడా నడిపిస్తోంది. మా నాన్న వ్యవసాయం చేసి నన్ను చదివించారు. నేను ఉపాధ్యాయునిగా పనిచేస్తూ వ్యవసాయం కొనసాగిస్తున్నాను. అలాగని ఎప్పుడూ నా ఉద్యోగ ధర్మాన్ని వీడలేదు. పాఠశాలకు వెళ్లే ముందు, వచ్చిన తరువాతే వ్యవసాయం చేస్తాను. ఈ ఏడాది రబీలో వ్యవసాయశాఖ అధికారులు ఇచ్చిన ఎన్‌ఎల్‌ఆర్ 3648 మినీకిట్లు ప్రయోగాత్మకంగా వేశాను. 25 సెంట్లలో వేసిన ఈ పంట సుమారు 25 బస్తాల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉంది. అలాగే ఆర్‌ఎన్‌ఆర్ 15048 మూడు ఎకరాల్లో సాగు చేశాను.

ఇదీ ఎకరాకు 30 బస్తాల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉంది. ఇక పరిసర ప్రాంతాల రైతుల కోరిక మేరకు కెఎన్‌ఎం రకం విత్తనాలు సుమారు 160 బస్తాలు తెప్పించి అందించాం. రోజురోజుకూ వ్యవసాయంపై ఆధారపడే వారి సంఖ్య తగ్గిపోతోంది. ప్రస్తుత పరిస్థితులూ అలాగే ఉన్నాయి. రైతు బాగుంటే దేశం బాగుంటుంది. అదే ఉద్దేశంతో ఓపిక ఉన్నంతవరకూ నిరంతరం శ్రమిస్తూనే ఉంటాను.

- బల్లెడ శాంతమూర్తి, బొరివంక

25న టేకు దుంగల వేలం

టెక్కలి : టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో వివిధ కేసుల నిమిత్తం స్వాధీనం చేసుకున్న 128 టేకు దుంగలు ఈ నెల 25న కోర్టు ఆవరణలో వేలం వేయనున్నామని సివిల్ జడ్జి ఎస్.హెచ్. ఆర్.తేజామల్లాచక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు ఇరవై ఒక్క కేసులకు సంబంధించిన ఈ దుంగలు వేలం ప్రక్రియ ఉదయం పదిన్నరకు ప్రారంభం కానున్నదని తెలిపారు. ఇందుకు సంబంధించిన అధికారులూ హాజరుకావాలన్నారు. ఆసక్తి గల వారు వేలం పాట సమయానికి చేరుకోవాలన్నారు.

నిలిచిన వాహనం

పట్టాల మధ్యలో నిలిచిన పోర్టు వాహనం

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి తెంబూరు రోడ్డు సమీపంలో సోమవారం మధ్యాహ్నం రైలు పట్టాల మధ్యలో మూలపేట పోర్టు వాహనం నిలిచిపోయింది. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ సమీపంలోని రైల్వే గేటు వద్ద పట్టాల మధ్యలో పోర్టు వాహనం మరమ్మతుకు గురైంది. దీంతో టెక్కలి పాతజాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. సుమారు 20 నిమిషాల పాటు పోర్టు వాహనం రోడ్డుకు అడ్డంగా ఉండిపోయింది. పాదచారులు, వాహనాదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

ఆందోళన చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

కొత్తూరు: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పథకాలను ప్రభుత్వం అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కన్వీనర్ పనస రమేష్, నాయకులు చిన్నారావు, జి.రాజు, ఎల్.ధనుంజయ, కె.రామరావు కోరారు. ఈ మేరకు కొత్తూరులో సోమవారం ఆందోళన చేపట్టారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పెండింగ్ క్లయిమ్స్ పరిష్కరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో కూటమి నాయకులు హామీనిచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి 10 నెలలైనా అవుతున్నా ఇప్పటి వరకు స్పందించక పోవడం సరికాదన్నారు. సమావేశంలో భవన నిర్మాణ కార్మికులు లక్ష్మణ్. కృష్ణ, కె.శంకర్, సూర్యనారాయణ, ఆనందరావు, బాలరాజు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎంఇఒ లక్ష్మణరావు

పాఠశాల ప్రహరీ ప్రారంభం

ప్రజాశక్తి - మందస

మండలం లింబిగాం ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామస్తుల ఆర్థిక సహకారంతో రూ.2 లక్షలతో నిర్మించిన ప్రహరీని ఎంఇఒ లక్ష్మణరావు ప్రారంభించారు. తాత్కాలిక వంట గది, రెండు తరగతి గదులకు గ్రిల్స్‌ను, విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్థిక సహకారంతో పాఠశాలకు వేసిన రంగులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గున్న రాజు, ఉపాధ్యాయులు తాతారావు, మన్మథరావు, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ వెంకటరావు, వైస్ చైర్మన్ విజయ మోహనరావు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పెన్షనర్లు

పెన్షనర్ల సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి- ఆమదాలవలస

పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పెర్సన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొడ్డేపల్లి జనార్ధనరావు అన్నారు. సోమవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో రిటైర్డ్ పెన్షనర్లు ధర్నా నిర్వహించారు. ధర్నా శిబిరాన్ని సీనియర్ నాయకులు దాస్యం లక్ష్మణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘ ప్రధాన కార్యదర్శి బొడ్డేపల్లి జనార్ధన రావు మాట్లాడుతూ పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. డిఎ, డిఆర్, గ్రాట్యూటీ, ఇహెచ్ఎస్ బిల్లులు, సరెండర్ లీవ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.నీనెల 27న నిర్వహించనున్న జిల్లాస్థాయి పెన్షనర్ల సదస్సులో పెన్షనర్లందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం తహశీల్దార్ ఎస్.రాంబాబుకు పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బొడ్డేపల్లి మోహనరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మణికొండ ఆదినారాయణమూర్తి, కోశాధికారి హెచ్.వి.సత్యనారాయణ, సభ్యులు ఆర్.సత్యనారాయణ, కె.షణ్ముఖరావు, బెండి సూర్యనారాయణ, బానోజీరావు, జనార్ధనరావు, సంజీవరావు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

డిపిఎంను కలిసిన ప్రకృతి వ్యవసాయ డిజిటల్ ఫెసిలిటేటర్

ప్రకృతి వ్యవసాయ విస్తరణకు చర్యలు

ప్రజాశక్తి- ఆమదాలవలస

జిల్లాలో ప్రకృతి సేద్యాన్ని ఎక్కువ విస్తీర్ణంలో విస్తరింపజేయాలని డిపిఎం పి. సత్యన్నారాయణ అన్నారు. సోమవారం ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ పి.సత్యనారాయణను జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న కమ్యూనిటీ డిజిటల్ ఫెసిలిటేటర్ (డిజిటల్ కేడర్) సిబ్బంది ఐసిటి ఎన్ఎఫ్ఎ శివకృష్ణ సమక్షంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిపిఎం సత్యనారాయణ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో నిరంతరం రైతులకు అందుబాటులో ఉండి క్షేత్రస్థాయిలో వ్యవసాయం మరింత ఎక్కువ మొత్తం విస్తీర్ణంలో సాగయ్యేలా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ డిజిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

కిట్లు అందజేస్తున్న సర్వేశ్వరరావు

జనసేన సభ్యులకు కిట్లు అందజేత

ప్రజాశక్తి- శ్రీకాకుళం

శ్రీకాకుళం నియోజక వర్గం పరిధిలోని జనసేన కార్యకర్తలు, క్రియాశీలక సభ్యులకు సభ్యత్వ నమోదుతో పాటు కిట్లును సోమవారం నియోజక వర్గ ఇన్‌చార్జి కోరాడ సర్వేశ్వరరావు అందజేశారు. నగరంలోని పెద్దపాడు రోడ్డులో ఉన్న జనసేన కార్యాలయంలో ఐడి కార్డులతో పాటు కిట్లు పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కింతాడ సంతోష్, చిరంజీవి కుటుంబ అభిమాన సంఘాల నాయకులు సిద్దయ్య, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు కూర్మారావు, మధు, సిద్ధు, బొట్ట శంకర్ యాదవ్, దాసరి కిరణ్, దాడి సంతోష్, భార్గవ్, రమేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సాహితీ సంబరాలకు ఆహ్వానం

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు ట్రిపుల్ ఐటి అసిస్టెంట్ ప్రొఫెసర్, జాతీయ సేవా పథకం కో-ఆర్డినేటర్ డా.పెద్దింటి ముకుందరావుకు ఆహ్వానం అందింది. ఐఎస్ఓ గుర్తింపు పొందిన శ్రీశ్రీ కళావేదిక సిఇఒ కత్తిమండ ప్రతాప్ కుమార్, జాతీయ కన్వీనర్ కొల్లి రమాదేవి సారథ్యంలో నాన్‌స్టాప్‌గా తెలుగు భాష, సాహిత్యం సంస్కృతి, కళలు, తెలుగు భాషా వైభవం వంటి అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో కార్యక్రమాలు సంస్థ నిర్వహిస్తుంది. మే 10, 11న ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలను ఏలూరు జిల్లాలోని ఏలూరు పట్టణంలో మహాలక్ష్మీ గోపాల స్వామి కళ్యాణమండపంలో నిర్వహిస్తున్నారు. శ్రీశ్రీ కళావేదిక సాహితీ పట్టాభిషేక మహోత్సవానికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ఈ- వేమన ఉత్తరాంధ్ర కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ట్రిపుల్ ఐటి శ్రీకాకుళం తెలుగుశాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, జాతీయ సేవా పథకం కో-ఆర్డినేటర్‌గా పనిచేస్తూ, కవి, వక్త, వ్యాస రచయిత డా. పెద్దింటి ముకుందరావుకు ఆహ్వానం అందడంతో కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వి.జి.డి బాలాజీ, ఎఒ ముని రామకృష్ణ, డీన్ శివరామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, వెల్ఫేర్ డీన్ గేదెల రవి, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ బడిలోనే చదివిద్దాం

ప్రజాశక్తి- పలాస

మండలంలోని బ్రాహ్మణతర్లా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు సొంత ఊరిలో ప్రభుత్వ స్కూల్, కాలేజీ వద్దనుకుని డబ్బులు పెట్టి బయటకు వెళ్లాలనుకునే తల్లిదండ్రులు, విద్యార్థులు ఒకసారి ఆలోచించండి.. లేనిపోని గొప్పలకు పోయి తిప్పలు పడొద్దు అంటూ వినూత్నంగా సోమవారం ర్యాలీ నిర్వహించారు. హైస్కూల్ ప్లస్ బాలికల జూనియర్ కళాశాలలో ఆరు నుంచి పదో తరగతికి నూతన అడ్మిషన్లకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని ర్యాలీ నిర్వహించిన అనంతరం ఇంటింటా ప్రచారం చేశారు. ఆధునిక సాంకేతిక ఐఎఫ్పి ప్యానల్ తరగతి గదులు, అటల్ టింకరింగ్ ప్రయోగశాల, విశాలమైన క్రీడా మైదానం, ఆంగ్ల మాధ్యమం విద్యతో పాటు.. ఉచితంగా యూనిఫారాలు, బెల్ట్, షూ, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, డిక్షనరీ, పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం.. నాణ్యమైన బోధన అందించే

పలాస : ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

సుశిక్షితులైన ఉపాధ్యాయులు కేవలం ప్రభుత్వ పాఠశాలకు మాత్రమే సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.వి.రమణారావు, విద్యాకమిటీ చైర్మన్ ఆర్.బాలశంకరం, ఉపాధ్యాయులు ఈశ్వరరావు, మధుబాబు, రమేష్, కొయ్యల శ్రీనివాసరావు, సుధాకుమారి, పద్మలోచనం, జనార్ధనరావు, పద్మ, చంద్రశేఖర్, శివప్రసాద్, యామిని, కిషోర్, రజని కుమారి, జ్యోతమ్మ, అరుణకుమారి, కృష్ణవేణి, చిన్నారావు, లక్ష్మీభాయి, విష్ణాచారి, మధుసూదన్ పాల్గొన్నారు.

కవిటి: ప్రతి ఒక్కరి పిల్లలనూ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేద్దామని యువ నాయకుడు శ్రీకాంత్ పురియా పిలుపునిచ్చారు. వరకలో ఉపాధి హామీ కూలీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో పాఠశాల ప్రతి ఒక్కరిదని, అందరి భాగస్వామ్యంతో దాన్ని కాపాడుకుందామన్నారు. పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి హరికృష్ణ, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆమదాలవలస: ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, నియోజకవర్గ యాదవ సంఘం నాయకుడు నాగళ్ల మురళీధర్ యాదవ్ అన్నారు. 9వ వార్డు పరిధిలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి వాంబే కాలనీ, హడ్కో కాలనీలో ఇంటింటికి వెళ్లి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గోవిందరాజులు, ఉపాధ్యాయుడు చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ గొల్లపల్లి సింహాద్రి, టిడిపి నాయకులు కరుణాకరరావు, రీసు చిరంజీవి పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు

సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి- పాతపట్నం

మండలంలోని బూరాగాంకు చెందిన చెందిన సాయిబో పొల్లయి భార్య కృష్ణవేణి మెదడుకు సంబంధించిన సమస్యతో బాధపడుతూ వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతుంది. దీంతో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వద్ద విన్నవించుకోగా, ఆయన సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం సహాయ నిధి నుంచి రూ.5 లక్షల చెక్కును సోమవారం సాయిబోకు అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఫ్యాన్లు అందిస్తున్న చైర్మన్ రామకృష్ణ

ఉపకరణాల పంపిణీ

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని బొరివంక కాంప్లెక్స్, క్లస్టర్ పరిధిలోని సుమారు 20 పాఠశాలలకు బోధనోపకరణాలు, పుస్తకాలు, ఫ్యాన్లు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ చైర్మన్, హెచ్ఎం ఎస్.రామకృష్ణ మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్స్ నిధులు సుమారు రూ.55 వేలు వెచ్చించి ఈ ఉపకరణాలు అందించినట్టు తెలిపారు. దీనికి సహకరించిన ఎంఇఒ ధనుంజయ మజ్జికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ కార్యదర్శి జి.శ్రీధరరావు, సిఆర్‌పి తులసి, కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఇఒ అప్పారావు

వేసవి సెలవులు వృథా చేయొద్దు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

వేసవి సెలవులు వృథా చేయకుండా తల్లిదండ్రులు రోజూ హోమ్‌వర్క్ చేయించాలని ఎంఇఒ అప్పారావు అన్నారు. స్థానిక పంజా వీధిలోని ప్రైమరీ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బడుల్లో బోధన, ప్రవేశాలను ఆవశ్యకతను ఉపాధ్యాయులు వివ రించారు. స్కూల్ టాపర్లకు, తల్లిదండ్రులకు పేరెంట్స్ కమిటీ చైర్మన్ బుచ్చు దొరబాబురెడ్డి బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మి, వీధి వాసులు పాల్గొన్నారు.

డిఎస్‌సికి వయోపరిమితి సడలించాలి

శ్రీకాకుళం : కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది గడచిన తర్వాత ప్రకటించిన డిఎస్‌సిలో లోపాలను సరిదిద్దాలని, అభ్యర్థులకు న్యాయం చేకూర్చేందుకు వీలుగా వయో పరిమితిని సడలించాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మొజ్జాడ యుగంధర్ డిమాండ్ చేశారు. నగరంలోని క్రాంతి భవన్‌లో సోమవారం విలేకరులతో మాట్లాడారు. సుదీర్ఘకాలం యువత ఎదురు చూస్తున్న డిఎస్‌సిలో ఖాళీలన్నీ భర్తీ చేయకుండా కంటి తుడుపుగా 16,347 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం సరికాదన్నారు. రాష్ట్రంలో దాదాపు 27 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం 117 జిఒను రద్దు చేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ డిఎస్‌సి నోటిఫికేషన్‌లో ఆ జిఒ ప్రాప్తికి ఎంపిక విధానాన్ని నిర్వహించడం సరికాదన్నారు. గిరిజన ప్రాంతాల్లో స్పెషల్ డిఎస్‌సి

మాట్లాడుతున్న యుగంధర్

వస్తుందని అందరూ ఎదురు చూసినప్పటికీ మొక్కుబడిగా కొన్ని పోస్టులకు పరిమితం చేశారన్నారు. డిఎస్‌సిలో అభ్యర్థుల వయోపరిమితి సడలింపుతో పాటు పరీక్షకు గడువు కనీసం 90 రోజులు ఉండే విధంగా సమయం ఇవ్వాలన్నారు. సమావేశంలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొత్స సంతోష్, కొన్న శ్రీనివాస్, నాయకులు అరవింద్, రామోజీ పాల్గొన్నారు.

12మందికి శ్రీశ్రీ వేదిక పురస్కారాలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం

సాహిత్య, కళారంగాల్లో ప్రతిభ కనబర్చిన ఉత్తరాంధ్రకు చెందిన 12 మందికి శ్రీశ్రీ కళా వేదిక పురస్కారాలను ప్రకటించింది. మే 10, 11 తేదీల్లో ఏలూరులో ప్రపంచ తెలుగు సంబరాలు నిర్వహిస్తున్న సందర్భంగా సాహితీ పట్టాభిషేక మహోత్సవాల్లో వీరికి ప్రతిభా పురస్కారాల ప్రధానం చేయనున్నారు. మాతృదేవోభవ పేరిట అవార్డులను అంద జేయనున్నట్టు శ్రీశ్రీ కళావేదిక నిర్వాహకులు కత్తిమండ ప్రతాప్ కుమార్, జాతీయస్థాయి నాయకులు కొల్లి రమావతి, జి.ఈశ్వరి, టి.పార్ధసారధి వెల్లడించారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విశాఖ, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల నుంచి 12 మందిని ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఈమేరకు ఎంపికైన 12 మందికి ఆహ్వానాలు పంపించారు. పురస్కారాలకు ఎంపికైన వారిలో జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టు జంధ్యాల శరత్ బాబు తెలుగు భాష, కుమార నాయక్, ఎం. శ్రీరాములు తెలుగు కీర్తి, రఘుపాత్రుని శివ, డాక్టర్ పెద్దింటి ముకుందరావు యువకీర్తి, గౌరీపతిశాస్త్రి అక్షర తేజం, జె.బి.తిరుమలాచార్యులు కళాకిరీట, మహ్మద్ రఫీ కవిరత్న, మూల తాతయ్య శ్రీశ్రీ ప్రతిభా పురస్కారం అందుకోనున్నారు. అలాగే మాతృదేవోభవ పురస్కారాలను చోడవరపు వెంకటలక్ష్మి, గంపా శ్రీదేవి, డాక్టర్ పెన్నేటి స్వప్న హైందవి స్వీకరిస్తారని వారు వెల్లడించారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

పలాస : పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలోని పదో వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ ఎస్.గీత కోరారు. ఈ మేరకు చైర్మన్ బల్ల గిరిబాబు, కమిషనర్ ఎన్.రామారావు సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను కౌన్సిలర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి దేశబట్టి నుంచి కాశీగుండం వరకు సిసి రహదారి ఏర్పాటు చేయాలని, జక్కర గుండంకు స్నానాలు రేవులతో పాటు పార్కుగా అభివృద్ధి చేయాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పారసంబలో పాఠశాల నుంచి ముత్యాలు పోలమ్మ ఆలయం వరకు సిసి రోడ్డు, దళిత వీధిలో విద్యుత్ స్తంభాలు, ఏర్పాటు చేయాలని విన్నవించారు. జాతీయ రహదారి నుంచి గ్రామం వరకు సిసి రహదారి మరమ్మతులు చేపట్టి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. కౌన్సిలర్ పదవీ కాలం సమీపిస్తున్న తరుణంలో ఇప్పటికైనా వార్డు సమస్యలను పరిష్కరించాలని కోరారు.

వినతిపత్రం అందజేస్తున్న గీత

ప్రవాసాంధ్రుల కలయిక

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

అస్సాం రాష్ట్రంలో ఆంధ్రుల ఐక్యత వర్ధిల్లాలని శ్రీరామ సేవా సంఘం అధ్యక్షుడు పొట్టి సాంబమూర్తి అన్నారు. అస్సాం రాష్ట్రం దులియాజన్‌లో శ్రీరామ సేవా సంఘం ఆధ్వర్యాన సోమవారం నిర్వహించిన ప్రవాస ఆంధ్రుల కలయిక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాసేవలో పూణీతమై అసువులు బాసిన మహానుభావులు స్మృతులను స్మరించుకుంటూ వారి కుటుంబాలకు సన్మానించారు. ఈ సందర్భంగా ప్రవాస ఆంధ్రులు చేపట్టిన సంస్కృతిక కార్యక్రమాలు, ఆట, పాటలు చూపరులను అలరించాయి. జీవనోపాధి రీత్య ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చి అస్సాంలో స్థిరపడి మేమంతా ఐక్యమత్యంతో ఏటా వార్షికోత్సవాలు నిర్వహించుకుంటామని తెలిపారు. తమ గ్రామాల్లో నిర్వహిస్తున్న అనేక అభివృద్ధి పనులకు తమవంతు ఆర్థిక సహాయ, సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో దులియాజన్ శ్రీరామా సేవా సంఘం అధ్యక్షులు పొట్టి సాంబమూర్తి, కార్యదర్శి పొట్టి తిరుపతిరావు, కోశాదికారి లండ నరేష్, ఉపాధ్యక్షులు మోస ఈశ్వరరావు, కోశాధికారి గుంటి గోపాలకృష్ణ, ఉప కార్యదర్శి బర్రి జోగారావు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ప్రవాసాంధ్రులు

పొందూరు : సర్టిఫికెట్లతో విద్యార్థినులు, అధికారులు

వృత్తివిద్యా కోర్సులతో ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి- పొందూరు

వృత్తివిద్యా కోర్సులతో ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని మండల విద్యాధికారులు జి.శ్రీరాములు, పి.రాజారావు అన్నారు. మండలం లోలుగు కెజిబివిలో సోమవారం వృత్తివిద్య కోర్సులకు సంబంధించి బ్యూటీ అండ్ వెల్‌నెస్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థినులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృత్తివిద్య కోర్సులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా భవిష్యత్‌లో స్థానికంగానే ఉపాధి అవకాశాలను పొందవచ్చునని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేజేటి సౌమ్య, ఎస్ఎంసి చైర్మన్ కిరణ్ కుమారి, ఒకేషనల్ ఉపాధ్యాయులు మణి తదితరులు పాల్గొన్నారు.

లావేరు: మండలంలోని మురపాక కెజిబివి పాఠశాలలో 8 మంది విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్లును ప్రిన్సిపాల్ బల్ల సుధ, పాఠశాల చైర్మన్ కొన్ని అప్పలరాజు చేతులమీదగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2023 పదోతరగతిలో ఒకేషనల్ కోర్సులో భాగంగా బ్యూటీ అండ్ వేలెన్స్ కోర్స్ చేసిన వారికి అందజేసినట్లుగా తెలిపారు ఈ సర్టిఫికెట్లు అమరావతిలోని సమగ్ర శిక్ష నుంచి వచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న మాజీ మంత్రి ప్రసాదరావు

మాజీ మంత్రి ధర్మాన పరామర్శ

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

మండలంలో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు సోమవారం పరామర్శించారు. మండలంలోని కనుగులవానిపేటకు చెందిన కనుగుల తిరుపతిరావు తల్లి కృష్ణవేణి ఇటీవల మృతిచెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం కొత్తపేటకు చెందిన దూగాన దుర్గాబాయి ఇటీవల మరణించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనతో పాటు వైసిపి నాయకులు అంబటి శ్రీనివాసరావు, గంగు నరేంద్ర, ఎం.తాతబాబు, జి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

ప్రశాంతంగా మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

పోలాకి: మండలంలోని ఈదులవలస ఎపి మోడల్ స్కూల్‌లో ఆరో తరగతిలో చేరేందుకు ప్రభుత్వం నిర్వహించిన ప్రవేశ పరీక్ష సోమవారం ప్రశాంతంగా ముగిసిందని ప్రిన్సిపాల్ పైడి ప్రవీణ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రవేశ పరీక్షకు 344 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. పరీక్షలకు 316 మంది హాజరైనట్లు తెలిపారు. ఎంఇఒ నివాస్ నాయిక్ పర్యవేక్షణలో పరీక్షలు పకడ్బందీగా నిర్వహించామని తెలిపారు.

అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

సరియాపల్లిలో భూసార పరీక్షలు

కోటబొమ్మాళి: రైతులు భూముల నుంచి మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా సరైన ఎరువులు వాడితే పెట్టుబడులు తగ్గడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చునని ఎఒ ఎస్.గోవిందరావు అన్నారు. మండలంలోని సరియాపల్లిలో భూసార పరీక్షల నిమిత్తం సోమవారం మట్టి నమూనాలు సేకరించారు. రైతులు తమ భూముల్లో భూసార పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ వెలమల కామేశ్వరరావు, విఎఎ ఎస్.ఢిల్లేశ్వరరావు పాల్గొన్నారు.

వీల్‌చైర్లను పంపిణీ చేస్తున్న ఎంఇఒ ప్రతాప్

వీల్‌చైర్లు పంపిణీ

కోటబొమ్మాళి: స్థానిక భవిత కేంద్రంలోని వికలాంగులకు ప్రభుత్వం ఉచితంగా అందిచేస్తున్న విల్‌చైర్లను ఎంఇఒ ఎల్.వి.ప్రతాప్ సోమవారం అందజేశారు. వికలాంగుల కోసం ప్రభుత్వం ప్రత్యేక వైద్యం, విద్య, సంక్షేమ పథకాలు అందిస్తున్నాయని తెలిపారు. వీటిని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కాళ్ల సంజీవరావు, జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.గోవిందరావు, ఉపాధ్యాయులు జి.పాపారావు, భవిత కేంద్రం ప్రతినిధులు పాల్గొన్నారు.

మెమోంటోను అందజేస్తున్న రూపేష్ పాణిగ్రహి

'తెప్పల'కు సత్కారం

ప్రజాశక్తి- పలాస

ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా పర్లాకిమిడిలో ఘంటసాల ఆరాధనోత్సవాలు సందర్భంగా చైతన్య ఆంధ్రా సాహితీ సంస్కృతి సమితి ఆధ్వర్యాన డాక్టర్ తెప్పల కృష్ణమూర్తికి ఆదివారం రాత్రి సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రాహి, సెంచూరియన్ యూనివర్సిటీ డీన్ డాక్టర డి.ఎన్.రావు, చైతన్య సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, ఘంటసాల అవధాని డాక్టర్ రహంతుల్లా, ఐటెక్ గ్రూపు సంస్థల చైర్మన్ డాక్టర్ తిరుపతిరావు పాణిగ్రహి పాల్గొన్నారు.